సాక్షి జగిత్యాల

ఆదివారం । 24 । సెప్టెంబర్ । 2023

రుణమాఫీకి
తిరకాసు
8లో▸

సెల్ఫీ విత్ మట్టిగణేశా..

పర్యావరణాన్ని కాపాడేలా మట్టిగణేశుని ప్రతిష్టించారా.. ప్రత్యేక ఆకృతుల్లో అపార్ట్‌మెంట్ కమ్యూనిటీ లేదా ఇళ్లలో మట్టి వినాయకులను పూజిస్తున్నారా.. అయితే మీరు పర్యావరణహిత గణేశునితో సెల్ఫీఫొటో తీసుకుని సెల్ నంబరు 95426 16103కు వాట్సప్ చేయండి. మీరు పంపిన ఫొటోను 'సాక్షి' దిన పత్రికలో ప్రచురిస్తాం.



న్యూస్‌రీల్

ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

కలెక్టర్ యాస్మిన్ బాషా



విద్యార్థులతో కలెక్టర్ యాస్మిన్ బాషా

జగిత్యాల: ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ యాస్మిన్‌బాషా అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్‌లో యువఓటర్లతో శనివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. యువ ఓటర్లకు నాటక ప్రదర్శన పోటీలు నిర్వహించారు. సుమారు 350 మంది విద్యార్థులు పాల్గొన్నారు. స్కిట్‌లో 16 మంది, పాటల్లో 16, పద్యంలో 16 టీంలు పాల్గొన్నాయి. వీరిలోంచి రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ముగ్గురు చొప్పున ఎంపిక చేశారు. 18 ఏళ్లు నిండే యువత ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని వృద్ధులూ ఓటేసేలా చూడాలన్నారు. అదనపు కలెక్టర్ లత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ లక్ష్మీనారాయణ, సాయిబాబా, అశోక్ ఉన్నారు.

కవితను కలిసిన ఎమ్మెల్యే



కవితకు అభినందనలు తెలుపుతున్న ఎమ్మెల్యే

జగిత్యాల: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ శనివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. మహిళా బిల్లుకు పార్లమెంట్ ఉభయసభలు ఆమోదం తెలిపిన విషయం తెల్సిందే. బిల్లు ప్రవేశపెట్టడంలో కవిత కీలకపాత్ర పోషించారని, ఆమె పోరాటంతోనే మహిళా బిల్లు సాధ్యమైందని పేర్కొన్నారు.

ధర్మపురి ఆస్పత్రిలో ప్రసూతి సేవలు



న్యూట్రిషియన్ కిట్లు అందిస్తున్న అధికారి

ధర్మపురి: ధర్మపురిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి సేవలను తిరిగి పునరుద్ధరించినట్లు మాతా శిశు సంరక్షణ అధికారి జైపాల్‌రెడ్డి తెలిపారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో శనివారం సేవలను ప్రారంభించారు. ఆస్పత్రిలో స్త్రీ వైద్యనిపుణురాలు శిరీష గర్భిణులకు అన్ని పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. గర్భిణులు ప్రతినెలా చెకప్ చేయించుకోవాలని సూచించారు. నార్మల్ డెలివరీలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వెల్లడించారు. గర్భిణులకు న్యూట్రిషియన్ కిట్లు పంపిణీ చేసి కేసీఆర్ కిట్లపై అవగాహన కల్పించా రు. కార్యక్రమంలో డాక్టర్ నవీన్ హెచ్‌ఈవో రాజేశం, సతీశ్, సూపర్‌వైజర్లు వెంకటేశ్, అనితకుమారి, శాంతి జయసుధ తదితరులున్నారు.

రక్తదానం గొప్పది



రక్తదానం చేస్తున్న ఎన్‌సీసీ కెడెట్స్

జగిత్యాల: రక్తదానం గొప్పదని, మరొకరికి జీవితాన్ని ఇస్తుందని జగిత్యాల ఆర్డీవో నర్సింహమూర్తి అన్నారు. శనివారం స్థానిక ఎస్‌కేఎన్ఆర్ కళాశాలలో ఎన్‌సీసీ కెడెట్స్ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 18 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వారు రక్తదానం చేయవచ్చన్నారు. డీఎంహెచ్‌వో పుప్పాల శ్రీధర్, కళాశాల ప్రిన్సిపల్ అశోక్, డీఏవో రాజమనోహర్, ఎన్‌సీసీ కో–ఆర్డినేటర్ ఎల్జిబెత్‌రాణి, డాక్టర్ జ్యోతి పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల: వైద్య విధాన పరిషత్ ఆస్పత్రుల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో వైద్యాధికారులను నియమించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ సుదక్షిణదేవి తెలిపారు. జిల్లాలోని ఆస్పత్రుల్లో పనిచేసేందుకు అర్హులు ఈనెల 24 నుంచి 25 వరకు ధ్రువీకరణ పత్రాలతో పాతబస్టాండ్ ప్రాంతంలోని జనరల్ ఆస్పత్రిలో సంప్రదించాలని సూచించారు. జగిత్యాలలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ 1, సివిల్ అసిస్టెంట్ సర్జన్ జీడీఎంవో 4, మెట్‌పల్లి సీహెచ్‌సీలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ 1, ధర్మపురి సీహెచ్‌సీలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ 1, జనరల్ మెడిసిన్ 2, ఫాల్మానలజిస్ట్ 1, అనస్తీషియా 1 చొప్పున ఖాళీలున్నాయని తెలిపారు.



కూతురు భారం కాదు.. ఆమెను ప్రోత్సహిస్తే కుటుంబానికి అండగా నిలుస్తూ ఇంటికి వెలుతురునిస్తుంది. ఇంట్లో ఆడపిల్ల పుట్టగానే బరువు అనుకునేవారికి ఆ భావన తప్పు అని నిరూపిస్తున్నారు నేటి బాలికలు. కళలు, క్రీడలు, చదువులు, ఉద్యోగాల్లో రాణిస్తూ మగవాళ్లకు తామేమీ తీసిపోమని నిరూపిస్తున్నారు. తల్లిదండ్రులకు తమను చూసుకునే కొడుకుల్లేరనే బాధను మర్చిపోయేలా చేస్తున్నారు. వారి ఆశలను తీరుస్తూ.. కలలను నిజం చేస్తూ ఇంట్లో ఆనందాన్ని పంచుతున్నారు. నేడు అంతర్జాతీయ కూతుళ్ల దినోత్సవం. ఈ సందర్భంగా పలువురు తమ మనోభావాలను 'సాక్షి'తో పంచుకున్నారు.

సండే స్పెషల్

కూతురు.. ఇంటికి వెలుతురు

- ఆడపిల్ల భారం కాదు.. ప్రోత్సహిస్తే అండగా నిలుస్తుంది
- కళలు, క్రీడలు, చదువులు, ఉద్యోగాల్లో రాణిస్తున్న పలువురు
- నేడు అంతర్జాతీయ కూతుళ్ల దినోత్సవం

ముగ్గురూ ఉద్యోగులే



కూతుళ్లతో కిష్టయ్య–సత్తమ్మ దంపతులు

కథలాపూర్(వేములవాడ): మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామానికి చెందిన మండల కిష్టయ్య–సత్తమ్మ దంపతులకు ముగ్గురు కూతుళ్లు సరిత, సవిత, కీర్తి ఉన్నారు. వ్యవసాయం, కూలీ పనులు చేస్తూ పిల్లలను ఉన్నత చదువులు చదివించారు. సరిత పీజీ, బీఈడీ పూర్తి చేసి, పంచాయతీ కార్యదర్శి ఉద్యోగం సాధించి, ఇబ్రహీంపట్నం మండలంలో విధులు నిర్వహిస్తోంది. సవిత డిగ్రీ పూర్తి చేసి, ప్రైవేట్ టీచర్‌గా పని చేస్తోంది. కీర్తి 2020లో పోలీస్‌శాఖలో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించి, కథలాపూర్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తోంది. తాము కూతుళ్లనే కొడుకులు భావించి, ఉన్నత చదువులు చదివించామని, వారు కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించడంతో తమ కల నెరవేరిందని ఆ దంపతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కష్టపడి లక్ష్యాన్ని చేరుకున్నా



జగిత్యాల కలెక్టర్ యాస్మిన్ బాషా

జగిత్యాల: మాది ప్రకాశం జిల్లా. నేను హైదరాబాద్‌లో పుట్టి, పెరిగాను. మేం నలుగురు అక్కాచెల్లెల్లం. నాన్న షేక్ యూసుఫ్ పాషా ఎక్స్ సర్వీస్‌మెన్, తల్లి షబీరా హౌస్ వైఫ్. నలుగురు కూతుళ్లలో నేనే పెద్దదాన్ని. 2003లో గ్రూప్–1 రాసి, ఎంపీడీవోగా, 2009లోనూ రాసి, డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికయ్యాను. 2011లో మహబూబ్‌నగర్‌లో ఉద్యోగ బాధ్యతలు చేపట్టాను. 2016లో రాజన్న సిరిసిల్ల జిల్లాకు జాయింట్ కలెక్టర్‌గా వచ్చాను. 2020లో వనపర్తికి కలెక్టర్‌గా వెళ్లాను. 1 ఫిబ్రవరి 2023న జగిత్యాల కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టాను. పెళ్లి జరిగి, ఇద్దరు పిల్లలు పుట్టాక ఇంటి వద్దే ఉంటూ వంట చేయడం, పిల్లలను చూసుకోవడం వంటివే జీవితం అనుకోలేదు. కష్టపడి చదివి, లక్ష్యాన్ని చేరుకున్నాను. పెద్ద చెల్లెలు నజీబీ లండన్‌లో స్థిరపడగా, రెండో చెల్లెలు పర్వీన్ టీఎస్ఎస్‌లో మంచి పొజిషన్‌లో ఉంది. చిన్న చెల్లెలు బీఫార్మసీ పూర్తి చేసి, ఉద్యోగం చేస్తోంది. మా అమ్మానాన్న వారికి అందరూ ఆడపిల్లలే అని బాధ పడలేదు. చదువుల్లో ప్రోత్సహిస్తూ మా వెన్నంటి ఉన్నారు. వారి వల్లే మేము ఈ పొజిషన్‌లో ఉన్నాం. తల్లిదండ్రులను ఎప్పుడూ గౌరవించాలి.

మా కల నిజం చేసింది



కూతురు శివానితో టీచర్ కుమ్మరి మల్లేశం

సిరిసిల్లకల్చరల్: మాది సిరిసిల్ల. మా అమ్మాయి శివాని పదోతరగతి నుంచి చదువుల్లో జిల్లా స్థాయిలో ప్రతిభ చాటుతూ ముందుకు సాగింది. పదోతరగతిలో జిల్లా టాపర్‌గా నిలిచింది. ఇంటర్మీడియట్‌లో 968 మార్కులు సాధించింది. బీటెక్ ఈసీఈ పూర్తి చేసి, ప్రస్తుతం ఓ కంపెనీలో ఏడాదికి రూ.32 లక్షల ప్యాకేజీతో సాఫ్ట్‌వేర్‌గా ఉద్యోగిగా పని చేస్తోంది. అమ్మాయి మా కల నిజం చేసినందుకు సంతోషంగా ఉంది.

పేద కుటుంబంలో పుట్టాం



అక్క, చెల్లెలితో అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ

పెద్దపల్లిరూరల్: మాది జగిత్యాల జిల్లా కొడిమ్యాల. మేం ముగ్గురు అక్కాచెల్లెళ్లం. పేద కుటుంబంలో పుట్టాం. అమ్మానాన్న జడల రామస్వామి, లక్ష్మి. నాన్న ఇంటివద్దే దుస్తులు అమ్మి, కుటుంబాన్ని పోషించారు. ప్రభుత్వ విద్యాలయాల్లోనే చదువుకున్నాం. ఉద్యోగం సాధించాలన్న పట్టుదలతో ఉన్న మమ్మల్ని అమ్మానాన్న ప్రోత్సహించారు. అక్క రాజమణి ఎమ్మెస్సీ కెమిస్ట్రీ చదివి, ప్రభుత్వ టీచర్‌గా కరీంనగర్‌లో పని చేస్తోంది. నేను 2012లో ఐఏఎస్ సాధించా. పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్‌గా పని చేస్తున్న. నా భర్త శ్రీనివాస్ ప్రభుత్వ టీచర్. మాకు ఇద్దరు అహిలన్, అభిషన్ సంతానం. చెల్లెలు జ్యోతి ఎం.కాం చదివి, హైదరాబాద్‌లో బ్యాంకింగ్ రంగంలో అకౌంట్స్ ఆఫీసర్‌గా పని చేస్తోంది. 4 మాసాల క్రితం నాన్న చనిపోవడం తీరని బాధను మిగిల్చింది.



చెల్లెళ్లతో కోరుట్ల ఏవో నాగమణి (మధ్యలో)

అమ్మ గర్వపడుతోంది

కోరుట్ల రూరల్: మా స్వగ్రామం మేడిపల్లి మండలంలోని తొంబర్‌రావు పేట. ప్రస్తుతం కోరుట్లలో స్థిరపడ్డాం. మేము ముగ్గురం అక్కాచెల్లెళ్లం. నాన్న బుచ్చిలింగం గల్ఫ్ కార్మికుడు, అమ్మ లక్ష్మి బీడీ కార్మికురాలు. పిల్లలు ఆడవాళ్లనే భావన ఎప్పుడూ వారిలో చూడలేదు. అందరినీ ఉన్నత చదువులు చదివించారు. నేను బీఎస్సీ అగ్రికల్చర్ చదివి, వ్యవసాయ అధికారి ఉద్యోగం సాధించాను. చెల్లెళ్లు విశాల, రమ్య పీజీ పూర్తి చేసి, ప్రస్తుతం ప్రైవేటు ఉద్యోగం చేస్తూ ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రయత్నిస్తున్నారు. నాన్న గల్ఫ్ నుంచి వచ్చి, అనారోగ్యం బారిన పడినా అమ్మ బీడీలు చుట్టి, మా చదువులు పూర్తి చేయించింది. ప్రస్తుతం ప్రయోజకులుగా మారిన మమ్మల్ని చూసి, అమ్మ గర్వపడుతోంది.

దోమలు కుడుతున్నాయి.. కుక్కలు కరుస్తున్నాయి



జగిత్యాల: 'జిల్లాకేంద్రమైన జగిత్యాల మున్సిపాలిటీలో పారిశుధ్యం పూర్తిగా లోపించింది. ప్రతిచోటా దుర్గంధం వెదజల్లుతోంది. ఖాళీ స్థలాల్లో మురికినీరు నిలిచి దోమలు కుడుతున్నాయి. పలుకాలనీల్లో కుక్కలు గుంపులుగా తిరుగుతున్నాయి. చిన్నారులు, పెద్దలు ఎవరు కనిపించినా దాడిచేస్తున్నాయి. వెంటపడి తరుముతున్నాయి. పైప్‌లైన్లు లీకేజీ అవుతున్నాయి...' అంటూ ప్రజలు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. జగిత్యాల మున్సిపల్ కమిషనర్ అనిల్‌బాబుతో శనివారం 'సాక్షి' ఫోన్‌ఇన్ కార్యక్రమాన్ని నిర్వహించింది. దీనికి బల్దియా పరిధిలోని ప్రజలు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వాటిని రికార్డు చేసుకున్న కమిషనర్ సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

- బల్దియాలో పారిశుధ్యం లోపిస్తోంది
- వార్డుల్లో రోడ్ల సౌకర్యం కల్పించాలి
- 'సాక్షి' ఫోన్‌ఇన్‌లో ప్రజల సూచన
- పరిష్కరిస్తామన్న మున్సిపల్ కమిషనర్ అనిల్‌బాబు

ప్రశ్న: మాది నర్సింగాపూర్ రోడ్ ప్రాంతం. డ్రెయినేజీలు లేవు. కాలనీమొత్తం దుర్గంధం వెదజల్లుతోంది..

– అమర్‌నాథ్‌రెడ్డి, నర్సింగాపూర్ రోడ్

కమిషనర్: లింక్ డ్రెయినేజీలు లేక ఖాళీ స్థలాల్లోకి మురికినీరు వస్తోంది. డ్రెయినేజీలు త్వరలోనే నిర్మిస్తాం. సమస్యకు పరిష్కారం చూపిస్తాం. మురికినీటిలో ఆయిల్‌బాల్స్ వేయిస్తున్నాం. కుక్కలను ఇతర ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకుంటున్నాం.

ప్రశ్న: వెంకట్రాదినగర్‌కాలనీ సమీపంలోని వాగు చిన్నపాటి వానకే ఉప్పొంగుతోంది. జిల్లాకేంద్రానికి వెళ్లడం ఇబ్బందిగా ఉంది.

– భరత్‌గౌడ్, వెంకటాద్రినగర్

కమిషనర్: కాలనీకి బ్రిడ్జి ఎత్తు పెంచేలా చర్యలు తీసుకుంటాం. బడ్జెట్ రాగానే నిధులు కేటాయించి ఈ కాలనీవాసులకు రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూస్తాం. శానిటేషన్ నిత్యం చేపడుతున్నాం. ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు తొలగించేలా చూస్తున్నాం.

ప్రశ్న: గోవిందుపల్లికాలనీ చర్చి సమీపంలో నీరు ఆగుతోంది. కాలనీ దుర్గంధం వెదజల్లుతోంది..

– అజయ్, జగిత్యాల

కమిషనర్: ఆ ప్రాంతంలో మరో డ్రెయినేజీ నుంచి నీటిని పంపించేలా చూస్తాం. ఖాళీ స్థలాల్లో గుంతల్లాగా ఉండటంతో నీరు నిలుస్తోంది. స్థల యజమానులకు నోటీసులు జారీ చేశాం. వారు పిచ్చిమొక్కలు, ప్లాట్లను శుభ్రం చేయకపోతే చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: సీతారాంనగర్‌లో రోడ్డు ఎత్తుగా పోశారు. మట్టి అంతా కొట్టుకుపోయి గుంతలమయంగా మారింది. మురికినీరు, ఇళ్ల చుట్టూ నిలుస్తోంది..

– ఎం.శంకర్, సీతారాంనగర్

కమిషనర్: ఆ ప్రాంతంలో గ్రావెల్‌పోయించాం. వర్షం పడటంతో కొంత ఇబ్బందిగా మారింది. అక్కడ రోడ్డును బాగు చేయించేలా చర్యలు తీసుకుంటాం. చిన్నపాటి వర్షాలకు మురికినీరు నిలుస్తోంది. ప్రతిచోటా ఆయిల్‌బాల్స్ వేయిస్తున్నాం. దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాం.

ప్రశ్న: ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోతోంది. పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. విషపురుగులు, దోమలు, ఈగలు ఇళ్లలోకి వస్తున్నాయి.

– కల్యాణ్ చక్రవర్తి, కృష్ణానగర్

కమిషనర్: ప్లాట్ల యజమానులకు ఇప్పటికే నోటీసులు జారీ చేశాం. వారు శుభ్రం చేయించకపోతే మున్సిపాలిటీ తరఫున శుభ్రం చేయించేలా చర్యలు చేపడతాం. పందులు రాకుండా చర్యలు చేపడుతున్నాం. ఇబ్బందులు లేకుండా చూస్తాం.

ప్రశ్న: జంక్షన్ల వద్ద ఆవులతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి..

– ఎ.కిరణ్‌కుమార్, అశోక్‌నగర్

కమిషనర్: ఆవులను యజమానులు వదిలేయడంతో ఈ పరిస్థితి ఉంది. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆవులను గోశాలకు తరలించేలా చర్యలు తీసుకుంటాం. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం.

ప్రశ్న: ప్లాస్టిక్ వస్తువులు యథేచ్ఛగా వినియోగిస్తున్నారు..

– కె.రోహిత్, జగిత్యాల

కమిషనర్: దుకాణాలు, కూరగాయల మార్కెట్, మటన్ సెంటర్‌లో శానిటేషన్ సిబ్బంది నిత్యం తనిఖీలు చే స్తున్నారు. జరిమానాలు సైతం వేస్తున్నాం. ప్లాస్టిక్ ఎ వరు వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: కొన్ని చోట్ల వీధిలైట్లు వెలగడం లేదు. రాత్రిపూట ఇబ్బందికరంగా మారింది..

– సుభాష్, విద్యానగర్

కమిషనర్: ఎక్కడైతే సమస్య ఉంటుందో మా దృష్టికి తీసుకురండి. వెంటనే చర్యలు తీసుకుంటాం. వీధి దీపాల నిర్వహణ ప్రైవేటు ఏజెన్సీకి ఉంది. వారు బల్బుపోయిన వెంటనే పెట్టాలి.

ప్రశ్న: కొన్ని చోట్ల మంచినీటి పైప్‌లైన్ లీకయి నీరు వృథాగా పోతోంది. పార్క్ ఎదుట హాస్పిటల్ వద్ద ప్రధాన పైప్‌లైన్‌లు లీకేజీ అవుతున్నాయి.

– విజయ్‌కుమార్, కృష్ణానగర్

కమిషనర్: లీకేజీలు ఉన్న చోట మరమ్మతు చేపడుతున్నాం. ప్రధాన పైప్‌లైన్‌లు కొన్ని చోట్ల లీకేజీలున్నాయి. వాటిని మరమ్మతు చేసి నీరు వృథాగా పోకుండా చర్యలు చేపడతాం.

ప్రశ్న: పాతబస్టాండ్ నుంచి మిషన్ కాంపౌండ్ వరకు సెంట్రల్ లైటింగ్ కోసం గద్దెలు కట్టి లైట్లు ఏర్పాటు చేశారు. వాటి చుట్టూ డివైడర్లు ఏర్పాటు చేయలేదు..

– రాజేందర్, అశోక్‌నగర్

కమిషనర్: సమస్య మా దృష్టికి వచ్చింది. చర్యలు తీసుకుంటాం. రద్దీగా ఉండటంతో ఇబ్బందికరంగా ఉంది. మేం చర్యలు చేపడతాం.

గ్రూప్–1 రద్దు నిర్ణయంపై అసహనం

- నమ్మకం కోల్పోయామంటున్న అభ్యర్థులు

జగిత్యాలటౌన్: గ్రూప్–1 పరీక్షలను మరోసారి నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడంపై అభ్యర్థులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతంలో పరీక్ష పేపర్లు లీక్ కావడంతో మొదటిసారి రద్దు చేసిన విషయం తెల్సిందే. రెండోసారి టీఎస్‌పీఎస్సీ నిర్వహించిన పరీక్షల్లో అభ్యర్థులకు బయోమెట్రిక్ అమలు, ఓఎమ్మార్ షీట్‌పై అభ్యర్థి ఫొటో లేకపోవడం వంటి కారణాలతో అభ్యర్థికి బదులు మరొకరు పరీక్ష రాసే అవకాశం ఉందని కొందరు కో ర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో గ్రూప్–1 ప్రిలిమినరీని రద్దు చేసి తిరిగి నిర్వహించాలని హైకోర్టు ఉత్తర్వులు వెలువరించింది. అయితే రెండు సార్లు పరీక్షకు హాజరైన వారు ఆందోళనకు గురవుతున్నారు. టీఎస్‌పీఎస్సీ నిర్లక్ష్యంతో తాము రోడ్డునపడ్డామంటున్నారు. టీఎస్‌పీఎస్సీపై విశ్వాసం కోల్పోయామంటున్నారు.

నమ్మకం పోయింది



నా లక్ష్యం గ్రూప్–1. పరీక్ష నిర్వహణలో టీఎస్‌పీఎస్సీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. దాని వైఖరి కారణంగా ఎన్నో ఏళ్ల నా శ్రమ వృథా అయ్యింది. పరీక్ష నిర్వహణపై నమ్మకం పోయింది. తిరిగి రాయాలన్న ఆసక్తి లేదు.

– వంశీకృష్ణ, జగిత్యాల

కల చెదిరింది



టీఎస్‌పీఎస్సీ నిర్లక్ష్యం కారణంగా గ్రూప్–1 అధికారి కావాలన్న నా కల భగ్నమైంది. మళ్లీ రాసేంత ఓపికా లేదు. ఆర్థిక పరిస్థితి అంతకన్నా లేదు. పరీక్ష నిర్వహణపై నమ్మకం కూడా కోల్పోయాను.

– గుండేటి రాజ్‌కుమార్

చాలా బాధించింది



ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి గ్రూప్–1కు ప్రిపేర్ అయ్యాను. ఎంతో కష్టపడి రాసిన పరీక్ష రెండు సార్లు రద్దు కావడం చాలా బాధించింది. బాధ్యులపై చర్యలు తీసుకుని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి.

– గొల్లె లత, జగిత్యాల

యశోద హాస్పిటల్స్

యశోద మెడికల్ సెంటర్

3-1-397/ఎ, హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ ప్రక్కన, అంబేడ్కర్ రోడ్, కరీంనగర్

సూపర్ స్పెషాలిటీ వైద్యనిపుణులు మీ చేరువలో

ప్రత్యేకతలు	వైద్యులు	తేది
గ్యాస్ట్రో వ్యాధులు : ప్యాంక్రియాస్, లివర్, జీర్ణకోశ, ఊబకాయం, అబ్డామినల్ క్యాన్సర్ మరియు పేగులకు సంబంధించిన వ్యాధులు	డా॥ డి. విశ్వనాథ్ రెడ్డి	24-09-2023 4వ ఆదివారం ఉదయం 10 గం॥ నుండి సాయంత్రం 4 గం॥ వరకు
మెదడు, వెన్నెముక వ్యాధులు: తలనొప్పి, పక్షవాతం, మూర్ఛవ్యాధి, పార్కిన్ సన్స్, వెన్ను మరియు మెడనొప్పి, చేతుల, కాళ్ళ తిమ్మిర్లు, నరాల బలహీనత	డా॥ మోహన్ కృష్ణ జొన్నలగడ్డ	26-09-2023 4వ మంగళవారం ఉదయం 10 గం॥ నుండి మధ్యాహ్నం 4 గం॥ వరకు
కిడ్నీ వ్యాధులు : కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్, రోబోటిక్ సర్జరీ, రీకన్‌స్ట్రక్టివ్ యూరాలజీ, ల్యాప్రోస్కోపిక్ యూరాలజీ, ఆండ్రాలజీ & మేల్ ఇన్‌ఫెర్టిలిటీ, మేల్ ఇన్‌ఫెర్టిలిటీ, ఫిమేల్ యూరాలజీ	డా॥ దుర్గ ప్రసాద్ బి	
బ్లడ్ క్యాన్సర్ & రక్త వ్యాధులు: అన్ని రకాల రక్త సంబంధిత వ్యాధులు, బ్లడ్ క్యాన్సర్, లుకేమియా, లింఫోమా మరియు బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్	డా॥ గణేష్ జైషెట్వార్	27-09-2023 4వ బుధవారం ఉదయం 10 గం॥ నుండి మధ్యాహ్నం 4 గం॥ వరకు
కిడ్నీ వ్యాధులకు కన్సల్టేషన్ : కిడ్నీ మార్పిడి అవసరం ఉన్న వారు, డయాబెటిస్ వల్ల వచ్చే కిడ్నీ వ్యాధులు, అధిక రక్తపోటు, మధుమేహం వ్యాధిగ్రస్తులలో మూత్రపిండాల సమస్యలు, క్రానిక్ & అక్యూట్ కిడ్నీ వ్యాధి సమస్యలు, హీమో డయాలసిస్ మరియు పెరిటోనియల్ డయాలసిస్ సమస్యలు	డా॥ మామిడి ప్రవీణ్ రామ్	
గుండె వ్యాధులు : పుట్టుకతో గుండెలో రంధ్రములు, కవాటాలు, రక్తనాళాలకు బైపాస్ ఆపరేషన్‌లు, ECG, 2D ECHO సౌకర్యము కలదు	డా॥ యం. జగదీష్	28-09-2023 4వ గురువారం ఉదయం 10 గం॥ నుండి మధ్యాహ్నం 4 గం॥ వరకు
అంకాలజీ కన్సల్టేషన్ : రొమ్ము క్యాన్సర్, తల, మెడ క్యాన్సర్, స్త్రీ జననేంద్రియ క్యాన్సర్లు, ఎముక మృదు కణజాల క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్	డా॥ గౌతమ్ రావు ఎ	
వాస్కులర్ కన్సల్టేషన్ : అన్ని రకముల రక్త నాళాల వ్యాధులు, కాళ్లలో మరియు చేతులలో మానని గాయాలు, కాళ్లలో రక్త నాళాలు మెలి తిరిగి ఉబ్బుట, వెరికోజ్ వీన్స్, రక్త సరఫరా లోపంతో కాలివేలు చెడిపోయి చర్మం నల్లగా మారడం, వెరికోజ్ వీన్స్ కోసం ఎండోవీనస్ అబ్లేషన్, కాలిలో షుగర్ వ్యాధి వల్ల వచ్చే మానని పుండ్లు	డా॥ ఎస్. శ్రీకాంత్ రాజు	

అపాయింట్‌మెంట్ కొరకు: 915 424 6125

కొండగట్టు ఈవోకు స్టే కాపీ అందజేత



కొండగట్టు(చొప్పదండి): కొండగట్టు శ్రీఆంజనేయస్వామి వారి ఆలయ చైర్మన్ మారుతిస్వామిని దేవాదాయ శాఖ సస్పెండ్ చేసిన విషయం తెల్సిందే. అయితే దానిని నిలిపివేస్తూ.. ఈనెల 19న హైకోర్టు ఉత్తర్వులు జారీచేసింది. అందుకు సంబంధించిన స్టే కాపీని శనివారం ఆలయ ఈవో టి.వెంకటేశ్‌కు మారుతి స్వామి ఆయన కార్యాలయంలో అందించారు.

క్లుప్తంగా

‘హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు’

జగిత్యాలటౌన్: సరైన ప్రమాణాలు పాటించకుండా, అశాస్త్రీయంగా నిర్వహించిన గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు అని ఏబీవీపీ జిల్లా కార్యదర్శి రాపాక సాయికుమార్ ఒక ప్రకటనలో అన్నారు. రెండుసార్లు ఈ పరీక్ష రద్దుకు కారణమైన టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సెక్రటరీలను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. పరీక్ష నిర్వహణలో వైఫల్యం చెంది, లక్షలాది మంది నిరుద్యోగ యువత రోడ్డున పడేందుకు కారణమైన రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేసి, ఉద్యోగ నియామకాలు పారదర్శకంగా చేపట్టి, నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.

అంతర్జాతీయ సదస్సులో జగిత్యాల న్యాయవాదులు


సదస్సులో పాల్గొన్న న్యాయవాదులు

జగిత్యాలజోన్: అంతర్జాతీయ న్యాయవాదుల సదస్సు శని, ఆదివారాల్లో ఢిల్లీలో జరుగుతోంది. ఇందులో రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు కాసుగంటి లక్ష్మణ్‌కుమార్‌తోపాటు జగిత్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాటిపెల్లి శ్రీపాల్ రెడ్డి, సీనియర్ న్యాయవాది ఎస్పీ.సుబ్రమణ్యం పాల్గొన్నారు. ఈ సదస్సును బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తుండగా ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్రమోదీ హాజరై, ప్రసంగించారు. అంతర్జాతీయ న్యాయ సంబంధిత విషయాలతోపాటు సామాన్యుడికి సత్వర న్యాయం తదితర అంశాలపై చర్చిస్తున్నట్లు పేర్కొన్నారు.

‘మంత్రి సత్యవతి రాథోడ్ వ్యాఖ్యలు సరికాదు’


సాయీశ్వరి

కోరుట్ల: రాష్ట్రంలో అంగన్‌వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెపై మంత్రి సత్యవతి రాథోడ్ వ్యాఖ్యలు సరికా దని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయీశ్వరి అన్నా రు. ఈ మేరకు కోరుట్ల పట్టణంలో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. మంత్రి వ్యాఖ్యలను ఖండిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల డిమాండ్లను నెరవేర్చాలని, లేకుంటే సమ్మె కొనసాగిస్తామన్నారు. అంగన్‌వాడీ సెంటర్లకు తాళాలు వేస్తేనే మంత్రికి బాధ అనిపిస్తే సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోతే తమకు ఎంత బాధగా ఉంటుందో ఆలోచించాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

WANTED TEACHERS
IMMEDIATELY FOR KARIMNAGAR
• SOCIAL (HIGH SCHOOL)
• ENGLISH (HIGH SCHOOL)
• HOME ROOM TEACHER
• ADMIN MANAGER
• ADMISSION MANAGER
Send your resume to: careers@akshara.edu.in
For More Details Call: 90200 59999

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE
LAND FOR SALE
రెండు ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. Near వంగపల్లి క్రాస్ రోడ్, గ్రా॥ లక్ష్మీపూర్, పరకాల – హుజూరాబాద్ హైవే, మం॥ కమలాపూర్, జి॥ హనుమకొండ. సెల్: 8121374317 [K-1217199]

COMMERCIAL SALE
Commercial Property for Sale Land Building 1428 Sq.yds 24500 Builtup Area at Saidabad,Hyd. Rent getting 5 Lakhs. Ph: 9849090098 [HA-346]

SERVICES
BUSINESS OFFER
రాజకీయ రంగంలో అవకాశం, ఎదగాలనే తపనగల స్త్రీ/పు, జనసేవకులు కావలెను. ఆర్థిక సహకారం లభించును. ఫోన్ : 7386275652, 7386425653 [H-793401]
ప్రతి వ్యాపార వేత్త ఎదుగుదలకు గొప్ప అవకాశం మీ వ్యాపారాన్ని సులువుగా గుర్తింపు (బ్రాండ్) పొందడానికి అనుకూలమైన అతిపెద్ద ప్లాట్ ఫారమ్ కొరకు సంప్ర: 8143514395. [H-788375]

WANTED
రామకృష్ణ గ్రూపు, VJA, HYD శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధుల సేవకు వంట/ఇంటిపని, బేబీకేర్ వర్కర్స్ కావలెను. జీ. 15 to 22 వేలు. ఏజెంట్లకు కమీషన్ 5 వేలు ✆ 8639756219, 8639756226 [B-1068118]
త్రివేణి హోం కేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను.ఉచిత వసతి+భోజనం. జీతం :18K. Ph : 9848571888/ 9640400073 [H-189335]

కరీంనగర్, గోదావరిఖని, మంచిర్యాలలో ఫ్లిప్‌కార్ట్ & అమేజాన్ లార్జ్‌కు డెలివరీ ఎగ్జిక్యూటివ్స్ & టాటా ఏస్ గూడ్స్ వెహికిల్స్ లీజుకు కావలెను. సంప్ర: 82478 15620, 83330 03022, 90529 22226 [K-1185595]
రామకృష్ణ ఓల్డేజ్ హోం (TS.No.-1) హైదరాబాద్‌లో శ్రీమంతుల ఇండ్లలో ముసలివారికి సేవ చేయుటకు M/F కావలెను. భోజనం+వసతి+జీతం 15-16వేలు. ఫోన్: 9618221160, 9133271122 [H-788535]
Wanted Reporters in Each Mandal. All The Districts, Immediate Appointment @ swathi news. Ph : 7997733373 [H-788318]
www.sakshi.com

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classifieds, Advertisements Contact:
9951602933, 9951602824

సెల్ఫీ విత్ గణేశ్‌కు స్పందన


వినాయకుడితో విఘ్నేశ్


గద్దెల గ్యాంగ్ యూత్


విష్ణువర్ధన్ రాజు మిత్రబృందం


అపెక్స్ హాస్పిటల్ సిబ్బంది

జగిత్యాలటౌన్ : ‘సాక్షి సెల్ఫీ విత్ గణేశ్’కు వెల్దుర్తిలో నెలకొల్పిన మట్టి గణపతితో విద్యార్థి బుర్ర విగ్నేశ్, తాండ్రియాల్ నుంచి గద్దెల గ్యాంగ్ యూత్, మల్లాపూర్ నుంచి విష్ణువర్ధన్ రాజు మిత్రబృందం, జగిత్యాల అపెక్స్ ఆసుపత్రి సిబ్బంది సెల్ఫీ దిగి పంపించారు.

గణేశునికీ జియోట్యాగింగ్


చింతకుంట చెరువు వద్ద అధికారులకు సూచనలిస్తున్న ఎస్పీ భాస్కర్


జియోట్యాగింగ్ చేస్తున్న రూరల్ ఎస్సై సదాకర్

- ప్రతి మండపంపై ప్రత్యేక నిఘా
- ఆన్‌లైన్‌లో విగ్రహాల వివరాలు
- జిల్లాలో 3,520 విగ్రహాల ప్రతిష్ఠ
- 85 శాతం జియోట్యాగింగ్ పూర్తి

జగిత్యాలక్రైం: జిల్లాలో వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటోంది. ఇందులోభాగంగా విగ్రహాలకు జియోట్యాగింగ్ చేస్తోంది. మంటపాల నిర్వాహకులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని పోలీసుల ఆదేశాల మేరకు 85శాతం మంది నిర్వాహకులు నమోదు చేసుకున్నారు. జిల్లాలో అధికారికంగా 3,520 మండపాలు ఏర్పాటు చేయగా.. ఇప్పటివరకు 2,992 విగ్రహాలకు జియోట్యాగింగ్ పూర్తయ్యింది. మిగతా విగ్రహాలకు రెండురోజుల్లో పూర్తిచేయనున్నారు. విగ్రహాల వద్ద అనుకోని ఘటనలు జరిగితే పోలీసులు నేరుగా అక్కడికి చేరుకునేందుకు ఈ జియోట్యాగింగ్ ఉపయోగపడనుంది. అడ్రస్ తెలియకుంటే ఆలస్యమయ్యే అవకాశం ఉంటుంది. అదే జియోట్యాగ్ చేస్తే నిమిషాల్లో అక్కడకు చేరుకునే వీలుంది.

ఇలా చేస్తున్నారు..

పోలీస్ శాఖలో ఎస్సైలతోపాటు, బ్లూకోల్ట్స్, డయల్ 100 సిబ్బంది వద్ద ట్యాబ్‌లు ఉన్నాయి. పట్టణాలు, గ్రామాల్లోని గణపతి మండపాలను పరిశీలిస్తున్నారు. కమిటీ నిర్వాహకుల పేర్లు, ఫోన్ నంబర్లు, మండపం ఏ ప్రాంతంలోనిదనే వివరాలు సేకరించి ఆ తర్వాత ట్యాబ్‌లో గణపయ్య విగ్రహాన్ని ఫొటో తీసి ఆన్‌లైన్‌లో జియోట్యాగింగ్ చేస్తున్నారు. అందులోని లొకేషన్ ఆప్షన్‌ను నొక్కగానే వెంటనే మండపం ఏర్పాటు చేసిన ప్రాంతంలోని గుర్తులు నమోదు అవుతాయి. అలాగే నిమజ్జనం ఏ రోజున, ఏ చెరువులో చేస్తారనే వివరాలను సేకరిస్తున్నారు.

నిమజ్జనానికి పకడ్బందీ చర్యలు

గణేశుని నిమజ్జనానికి పకడ్బందీ చర్యలను తీసుకుంటున్నామని, కార్యక్రమం ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సహకరించాలని ఎస్పీ భాస్కర్ కోరారు. శనివారం జగిత్యాల పట్టణంలోని గణేశ్ శోభాయాత్ర వెళ్లే మార్గాలు టవర్ సర్కిల్, లడ్డూ ఖాజా, తీన్‌ఖని, చింతకుంట చెరువు ప్రాంతాలను పరిశీలించారు. నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసుల సూచనలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలను, వీడియోగ్రఫీ ఏర్పాటు చేశామని, స్థానిక గజ ఈతగాళ్లను నిమజ్జన ప్రాంతాల్లో అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. నిమజ్జనం సందర్భంగా డీజేలు, సౌండ్‌సిస్టంలు వినియోగించడం, బాణాసంచా కాల్చడం వంటివి చేయరాదన్నారు. చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీఎస్పీ వెంకటస్వామి, మున్సిపల్ కమిషనర్ అనిల్‌బాబు, డీఈ రాజేశ్వర్, సీఐలు వెంకటేశ్వర్లు, ఆరిఫ్ అలీఖాన్, నాగేశ్వర్‌రావు, ట్రాఫిక్ ఎస్సై రామచంద్రం, ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి



మండపాల నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలి. పోలీస్ సిబ్బంది ప్రతి విగ్రహం ఫొటో తీసి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. తద్వారా శాంతిభద్రతల సమస్య రాదు. రాత్రివేళ గస్తీ ముమ్మరం చేశాం. బ్లూకోల్ట్స్, పెట్రోలింగ్, 100 డయల్ సిబ్బంది, పోలీసు శాఖ అధికారులు నిరంతరం వినాయక మండపాలపై పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ఇప్పటి వరకు 85 శాతం జియోట్యాగింగ్ పూర్తయింది.

– ఎగ్గడి భాస్కర్, ఎస్పీ

జిల్లాస్థాయి క్రీడాపోటీల్లో సత్తా


విజేతలకు బహుమతి అందిస్తున్న ట్రాఫిక్ ఎస్సై రామచంద్రం

జగిత్యాలటౌన్: జగిత్యాలలోని మినీ స్టేడియంలో అండర్–17 జిల్లా స్థాయి క్రీడాపోటీలు కొనసాగుతున్నాయి. శనివారం జరిగిన అండర్–17 బాలుర కబడ్డీ పోటీల్లో మేడిపల్లి మండలం ప్రథమ, కోరుట్ల మండలం ద్వితీయ, వాలీబాల్‌లో కథలాపూర్ మండలం ప్రథమ, జగిత్యాల రూరల్ మండల క్రీడాకారులు సత్తా చాటి, ద్వితీయ స్థానంలో నిలిచారు. విజేతలకు జగిత్యాల ట్రాఫిక్ ఎస్సై రామచంద్రం చేతులమీదుగా బహుమతి అందజేశారు. కార్యక్రమంలో ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మీరాంనాయక్, పెటా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పడాల విశ్వప్రసాద్, ఎస్.అశోక్, పీడీలు, పీఈటీలు పడాల కృష్ణప్రసాద్, శ్రీనివాస్, అజయ్‌బాబు, కోటేశ్వర్, సాగర్, వేణు, రవి పాల్గొన్నారు.

మొన్న తండ్రి.. నిన్న తనయుడు

- ఒక్కరోజు వ్యవధిలో ఇద్దరూ మృతి
- సిరికొండలో విషాదం


మల్లేశం (ఫైల్)


కొమురయ్య (ఫైల్)

కథలాపూర్(వేములవాడ): తండ్రి అనారోగ్యంతో మృతిచెందగా.. తలకొరివి పెట్టిన పెద్ద కుమారుడు ఒక్కరోజు వ్యవధిలోనే ఆకస్మికంగా మృతిచెందడంతో బాధిత కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ విషాద ఘటన కథలాపూర్ మండలంలోని సిరికొండలో చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం.. సిరికొండకు చెందిన సుదవేని కొమురయ్య(70) రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ మంచానికి పరిమితమయ్యాడు. ఈ నెల 22న ఆయన మృతిచెందాడు. కొమురయ్యకు ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. సంప్రదాయం ప్రకారం తండ్రికి పెద్ద కుమారుడు మల్లేశం(52) తల కొరివి పెట్టాడు. ఈ క్రమంలో శనివారం ఉదయం అతను అస్వస్థతకు గురై, అకస్మాత్తుగా మృతిచెందాడు. ఒక్కరోజు వ్యవధిలో తండ్రీకుమారుడు చనిపోవడంతో కుటుంబసభ్యులు, బంధువులు కన్నీటిపర్యంతమయ్యారు. మల్లేశంకు భార్య, ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. కుమారుడు మహేందర్ ఉపాధి నిమిత్తం దుబాయిలో ఉన్నాడు. అతను వచ్చాక ఆదివారం మల్లేశం అంత్యక్రియలు నిర్వహిస్తామని మృతుడి బంధువులు తెలిపారు.

చందోళిలో తాళం వేసిన ఇంట్లో చోరీ

- ఆభరణాలు, రూ.65 వేలు అపహరణ


ఆధారాలు సేకరిస్తున్న క్లూస్ టీం

గొల్లపల్లి: మండలంలోని చెందోళి గ్రామానికి చెందిన చేని సారయ్య ఇంట్లో దొంగలు పడ్డారు. బంగారు, వెండి ఆభరణాలతోపాటు నగదు ఎత్తుకెళ్లారు. బాధిత కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. చెందోళిలో జగిత్యాల–ధర్మారం ప్రధాన రహదారిని ఆనుకొని సారయ్య హోటల్ నిర్వహిస్తున్నాడు. తన భార్యకు ఆరోగ్యం బాగా లేనందున ఈ నెల 21న మధ్యాహ్నం ఇంటికి తాళం వేసి, హనుమకొండలోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లాడు. రెండు రోజుల చికిత్స అనంతరం శనివారం ఉదయం ఇంటికి చేరుకున్నాడు. మేయిన్ గేట్‌కు వేసిన తాళం అలాగే ఉంది. లోపలికి వెళ్లగా ఇంట్లోని మూడు గదుల తాళాలు పగుల గొట్టి ఉన్నాయి. లోపల 15 తులాల బంగారం, 10 తులాల వెండి ఆభరణాలు, రూ.65 వేలు కనిపించలేదు. చోరీ జరిగినట్లు నిర్ధారించుకున్న సారయ్య వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. ధర్మపురి సీఐ రమణమూర్తి, గొల్లపల్లి ఎస్సై నరేశ్, ధర్మపురి ఎస్సై దత్తాద్రి, బుగ్గారం ఎస్సై సందీప్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీంను రంగంలోకి దించగా ఆధారాలు సేకరించారు. క్లూస్‌టీం ఇన్‌స్పెక్టర్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ పరిసర ప్రాంతాల్లో సీసీటీవీ పుటేజీలను పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పీఈటీ, పండిట్‌ల అప్‌గ్రేడేషన్ తీర్పుపై హర్షం


సమావేశమైన పీఈటీలు, పండిట్ టీచర్లు

జగిత్యాలటౌన్: పీఈటీ, భాషా పండితుల అప్‌గ్రేడేషన్‌పై హైకోర్టులో శనివారం తుది తీర్పు వెలువడటంతో ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం జగిత్యాలలో సమావేశమై, మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా పెటా జిల్లా అధ్యక్షుడు పడాల విశ్వప్రసాద్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణమూర్తిగౌడ్, గౌరవ అధ్యక్షుడు సోమేశ్వర్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వెంకటలక్ష్మి, అశోక్, పడాల కృష్ణప్రసాద్, కొమురయ్య, లక్ష్మీరాంనాయక్, శ్రీనివాస్, అజయ్‌బాబు, కోటేశ్వర్, సాగర్, వేణు, రవి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

- కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, జెడ్పీ చైర్‌పర్సన్ వసంత


కార్డులు అందిస్తున్న ఎమ్మెల్యే, జెడ్పీ చైర్‌పర్సన్

మెట్‌పల్లిరూరల్: తెలంగాణలోని సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత అన్నారు. మండలంలోని రామలచ్చక్కపేట, మెట్లచిట్టాపూర్‌లో పెన్షన్‌దారులతో శనివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. జగ్గసాగర్, రామలచ్చక్కపేట, ఆత్మనగర్, ఆత్మకూర్, పాటిమీదతండా, ఏఎస్‌ఆర్ తండా, కేసీఆర్‌తండా, రంగారావుపేట, విట్టంపేట, మెట్లచిట్టాపూర్ పెన్షన్‌దారులకు గుర్తింపుకార్డులు అందించారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఏం చేసిందని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వ పథకాలను గుజరాత్‌లో ఎందుకు అమలు చేయడంలేదో బీజేపీ నేతలు సమాధానం చెప్పాలన్నారు. ఆర్డీవో రాజేశ్వర్, తహసీల్దార్ శేఖర్, ఎంపీపీ మారు సాయిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో నలుగురికి తీవ్ర గాయాలు


గాయపడిన మహిళ

కొండగట్టు(చొప్పదండి): కొడిమ్యాల మండలంలోని తిప్పాయిపల్లి గ్రామంలో శనివారం కుక్కల దాడిలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వారిని కొడిమ్యాల ప్రభుత్వ ఆస్పత్రికి, అక్కడి నుంచి జగిత్యాల ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు.

రైలు ఢీకొని తెగిపోయిన చేయి

- బాధితుడు కరీంనగర్‌వాసి

కొండగట్టు(చొప్పదండి): కొడిమ్యాల మండలం గోపాల్‌రావుపేట సమీపంలోని రైల్వే ట్రాక్‌పై నిద్రించిన వ్యక్తిని రైలు ఢీకొట్టడంతో అతని చేయి తెగిపోయింది. స్థానికుల కథనం ప్రకారం.. కరీంనగర్‌కు చెందిన సంపత్‌కు భార్య, ఆరేళ్ల కుమారుడు ఉన్నారు. అతను 6 నెలలుగా తన అత్తగారి గ్రామమైన పూడూర్‌లో కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నాడు. ఈ క్రమంలో మద్యానికి బానిసయ్యాడు. శనివారం ఉదయం మద్యం తాగి, రైల్వే ట్రాక్‌పై నిద్రించాడు. రైలు ఢీకొట్టడంతో అతని చేయి పూర్తిగా తెగిపడింది. కాలుకు స్వల్ప గాయాలయ్యాయి. అటుగా వెళ్లిన స్థానికులు చూసి, వెంటనే 108కు కాల్ చేశారు. బాధితుడిని అంబులెన్స్‌లో జగిత్యాల ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి కుటుంబసభ్యులు వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతున్నాడు.

జీవో 142 రద్దు చేయాలి


డీఎంహెచ్‌వోకు వినతిపత్రం అందజేస్తున్న టీఎన్జీవో నాయకులు

జగిత్యాల: వైద్య ఆరోగ్యశాఖలో వివిధ కేడర్ ఉద్యోగుల హేతుబద్ధీకరణకు జారీ చేసిన జీవో నంబరు 142ను రద్దు చేయాలని మెడికల్ హెల్త్ అండ్ ఎంప్లాయీస్ ఫోరం ఆధ్వర్యంలో డీఎంహెచ్‌వోకు వినతిపత్రం అందించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల జనాభా ఆధారంగా పారామెడికల్, మినిస్టీరియల్ స్టాఫ్ సంఖ్య పెంచాలని, కార్మిక సంఘాలతో చర్చల ద్వారా హేతుబద్ధీకరణ ప్రక్రియ చేపట్టాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని పేర్కొన్నారు. టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఫోరం జిల్లా అధ్యక్షుడు రాజేశం, కార్యదర్శి కుతుబొద్దీన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు శశిధర్, కార్యదర్శి నాగేందర్ రెడ్డి పాల్గొన్నారు.

రూ.లక్ష రుణమాఫీకి తిరకాసు

- పేరులో తప్పులుంటే వర్తించడం లేదంటున్న రైతులు
- జిల్లాలో సుమారు 3 వేల మంది బాధితులు

కథలాపూర్(వేములవాడ): బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ వర్తింపజేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి, అమలు చేస్తోంది. రూ.లక్ష వరకు మాత్రమే మాఫీ అమలు చేస్తున్న విషయం తెలిసిందే. రుణాలు తీసుకున్న రైతులకు పలు విడతలుగా వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేసింది. కానీ రూ.లక్ష రుణమాఫీ డబ్బులు కొందరి ఖాతాల్లో జమ కాకపోవడంతో వారు ఆందోళనకు గురవుతున్నారు. ఆధార్‌కార్డులో నమోదైన పేరులోని ఇంగ్లిష్ అక్షరాలకు, బ్యాంక్ ఖాతాల్లోని అక్షరాలకు తేడా కనిపిస్తే రుణమాఫీ జాబితాలో సదరు రైతుల డబ్బులు హోల్డ్‌లో ఉన్నట్లు చూపిస్తోంది. ఇదేమి తిరకాసు అంటూ బాధితులు మండిపడుతున్నారు.

జిల్లాలో అర్హులు 1.02 లక్షల మంది

2018లో పంట రుణాలు తీసుకున్నవారికి రూ.లక్ష వరకు రుణమాఫీ వర్తింపజేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. జిల్లాలో 1,02,118 మంది రైతులు సుమారు రూ.500 కోట్ల రుణాలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అయితే అన్నదాతలకు సంబంధిత డబ్బులను పలు విడతలుగా వారి ఖాతాల్లో జమ చేశారు. ఈ నెలలో రూ.లక్ష వరకు రుణమాఫీ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ కావాల్సి ఉంది. అర్హుల జాబితా వ్యవసాయశాఖ అధికారులకు చేరగా.. పలువురి పేర్లు హోల్డ్‌లో ఉన్నాయి. దీంతో వారు ఆందోళనకు గురవుతున్నారు.

సమస్య పరిష్కరించాలని వేడుకోలు

పంట రుణాలు తీసుకునే రైతులు బ్యాంకుల్లో ముందస్తుగా ఖాతాలు తీసుకోవడం సహజం. చిరునామా ధ్రువీకరణ కోసం ఆధార్, పాన్, ఓటరు గుర్తింపు కార్డుల జిరాక్స్‌లు బ్యాంకర్లకు ఇస్తారు. కానీ పలువురు రైతుల బ్యాంక్ ఖాతాలు ప్రారంభించే సమయంలో ఇంటి పేరులోని మొదటి అక్షరం, ఖాతాదారుడి పూర్తి పేరుతో ఖాతా బుక్‌లో ప్రింట్ చేశారు. ఇంటి పేర్లు రెండు ఉంటే ఉరఫ్‌గా రాసి ఖాతాలు తీశారు. ప్రస్తుతం ఆధార్‌కార్డులో నమోదైన ఇంటి పేరు, పూర్తి పేరు బ్యాంక్ ఖాతాల్లోనూ అలాగే నమోదైతేనే పంట రుణం మాఫీ అయ్యేలా సాఫ్ట్‌వేర్ రూపొందించడం సమస్యగా మారిందని రైతులు అంటున్నారు. పలువురు మహిళా రైతుల ఇంటి పేరు వివాహానికి ముందు, ఆ తర్వాత వేరుగా ఉంటే వారికి కూడా రుణమాఫీ జాబితాలో హోల్డ్ అని కనిపించడం గందరగోళానికి దారితీస్తోంది. ఇలా జగిత్యాల జిల్లాలో సుమారు 3 వేల మంది బాధితులు ఉన్నారు. వీరంతా రూ.లక్ష రుణమాఫీకి అర్హులైనవారే. అధికారులు స్పందించి, సమస్యను త్వరగా పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

మాఫీ అయితలేదు



నేను కేడీసీసీ బ్యాంకులో రూ.40 వేలు, తెలంగాణ గ్రామీణ బ్యాంకులో రూ.1.50 లక్షలు, ఎస్‌బీఐలో రూ.లక్ష పంట రుణాలు తీసుకున్న. రూ.లక్ష రుణమాఫీ కావాలె. కానీ అయితలేదు. ప్రభుత్వం, అధికారులు సమస్యను పరిష్కరించి, రుణమాఫీ డబ్బులు ఖాతాలో జమ చేయాలె.

– లోక నర్సారెడ్డి, రైతు, చింతకుంట


హోల్డ్‌ల వెట్టిర్రు



నేను నా పేరుమీద కేడీసీసీ బ్యాంకులో రూ.70 వేలు, నా భార్య పేరుమీద తెలంగాణ గ్రామీణ బ్యాంకులో రూ.30 వేల పంట రుణాలు తీసుకున్న. రుణమాఫీ జాబితాలో మా పేరు హోల్డ్‌ల వెట్టిర్రు. అధికారులను అగుడుతే మాఫీ అయితయని అంటుర్రు. కానీ సమస్య పరిష్కారమైతలేదు.

– బద్దం బుచ్చిరెడ్డి, రైతు, భూషణరావుపేట

సమస్య పరిష్కరిస్తాం



ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతాల్లో కొందరి పేర్లు వేర్వేరుగా ఉండటంతో సాఫ్ట్‌వేర్‌లో నమోదు కావడం లేదు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్యను పరిష్కరిస్తాం. జాబితాలో హోల్డ్ అని ఉన్న రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదించి, వివరాలు ఇవ్వాలి.

– సురేశ్‌కుమార్, డీఏవో

మార్టిగేజ్ లేకుండానే సహకార సంఘాల్లో రుణాలు

సారంగాపూర్: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో మార్టిగేజ్ లేకుండానే పంట రుణాలు అందిస్తున్నట్లు కేడీసీసీబీ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ ముప్పాల రాంచందర్‌రావు తెలిపారు. బీర్‌పూర్ సహకార సంఘంలో శనివారం మాట్లాడారు. రూ.1.50లక్షల వరకు రైతులకు పంట రుణాలుగా అందిస్తున్నామని, ఇందుకు రైతుసంఘంలోని ఇద్దరు సభ్యులు ష్యూరిటీ ఇవ్వాలని సూచించారు. అసైన్డ్ భూములకు ఇచ్చిన పంటరుణాలను రెన్యూవల్ చేస్తున్నట్లు తెలిపారు. బీర్‌పూర్ సహకార సంఘం ద్వారా 793 మంది రైతులకు రూ.4.62 కోట్లు రుణమాఫీ కావాల్సి ఉండగా.. 583 మంది రైతులకు రూ.3 కోట్ల వరకు మాఫీ అయినట్లు తెలిపారు. ఇంకా 94 మంది రైతులకు రూ.లక్ష మాఫీ చొప్పున రూ. 94 లక్షలు రావాల్సి ఉందని పేర్కొన్నారు. సీఈవో అయ్యోరి తిరుపతి తదితరులు ఉన్నారు.